పండ్ల మొక్కల పెంపకానికి ప్రాధాన్యమివ్వాలి

● జడ్పీ సీఈఓ అప్పారావు

సంపద వనాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ అప్పారావు

చివ్వెంల, జూలై 2 : సంపద వనాల్లో పండ్ల మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జడ్పీ సీఈఓ అప్పారావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సంపద వనాలను ఆయన తనిఖీ చేశారు. వనాల్లో నాటిన మొక్కలను సంరక్షించాలని, చనిపోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీఓ సంతోశ్ కుమార్, ఏపీఓ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి రజిని, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు ఉన్నారు.

రైతులను నట్టేట ముంచిన మోదీ సర్కార్ : సీపీఎం

ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్, జూలై 2: ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతున్నదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకట రెడ్డి అన్నారు. మంగళవారం మద్దతు ధర చట్టం తేవాలని కోరుతూ హుజూర్‌నగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వానకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దుగ్గి బ్రహ్మం, పాశం వీరబాబు, మురళి, వెంకట్‌రెడ్డి, హుస్సేన్, మోహన్, వీరస్వామి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ అభివృద్ధికి కృషి చేశా

● ఎంపీపీ శ్రీనివాస్


ఎంపీపీ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

హుజూర్‌నగర్ రూరల్, జులై 2 : ప్రజా సేవతోనే అసలైన ఆత్మ సంతృప్తి ఉంటుందని, తన ఐదేండ్ల కాలంలో హుజూర్‌నగర్ మండలాభివృద్ధికి శాయశక్తులా కృషి చేసినట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తన పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయనను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ దంపతులను ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ లావణ్య, ఎంపీటీసీలు రాజారావు, విజయలక్ష్మి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి

దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు లింగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న లింగయ్య

బొడ్రాయిబజార్, జూలై 2 : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి లింగయ్య కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు ఫ్రీ బస్‌పాస్ ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల్లోని బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయాలని, ఆసరా పింఛన్‌ను రూ.4వేల నుంచి రూ.6వేలకు పెంచాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. సమావేశంలో వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు శీరంశెట్టి రామారావు, ప్రధాన కార్యదర్శి వీర బోయిన వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్, ఆర్వీ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
Bank of Maharashtra
భారత ప్రభుత్వ కా उद्यम
एक परिवार एक बैंक
హైదరాబాద్ జోన్: చిరునామా: 4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిట్టీస్ మేజస్టీ, గోపాల్‌బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్-500001.

అద్దె కొరకు ఆవరణ కావలెను

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తమ శాఖల వాణిజ్య కార్యకలాపాల కొరకు ఖచ్చితమైన అనుమతి కలిగియున్న ఆవరణ యజమానుల నుండి ఆఫర్లను ఆహ్వానిస్తోంది.

క్ర.సం.	జిల్లా	ప్రదేశం/శాఖ పేరు	ఏరియా చ.అ.లలో
1	సూర్యాపేట	కోదాడ	1200 నుండి 1600

ప్రతిపాదిత ఆవరణము విడిగా ప్రవేశంతో ఎటిఎం రూంతో పాటు శాఖ తెరచుట కొరకు లీజు అద్దె ప్రాతిపదికపై ప్రధానంగా గ్రౌండ్ ఫ్లోర్ (తగినంత పార్కింగ్ స్థలంతో)లో ఉండవలెను. ఆవరణము బ్యాంకు యొక్క అవసరాలు మరియు స్పెసిఫికేషన్ల ప్రకారం తగినంత విద్యుత్ లోడ్ మరియు ఇతర మౌలిక సదుపాయాల అవసరాల ఏర్పాటును కలిగియుండవలెను. ఆవరణము బ్యాంకు అవసరాల ప్రకారం స్వాధీనతకు సిద్ధంగా లేదా 10-15 రోజుల లోపల సిద్ధంగా ఉండవలెను. ఆసక్తి గల పార్టీలు / వ్యక్తులు వారి ఆఫర్లను రెండు వేరువేరు సీలువేసిన కవర్లలో పైన స్పష్టంగా "టెక్నికల్ బిడ్" / "కమర్షియల్ బిడ్" అని వ్రాసి వరుసగా "టెక్నికల్ బిడ్" మరియు "కమర్షియల్ బిడ్" యొక్క బ్యాంక్ నిర్దేశిత నమూనాలలో వారి ఆఫర్లను 18.07.2024 న సా. గం.5.00 వరకు జోనల్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, నం.4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిట్టీస్ మేజస్టీ, గోపాల్‌బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్-500001 కార్యాలయములో సమర్పించవలెను. ఈ నమూనాలను పైన తెలిపిన కార్యాలయము నుండి కార్యాలయ వేళలలో స్వయంగా పొందవచ్చును మరియు బ్యాంకు యొక్క వెబ్‌సైట్ www.bankofmaharashtra.in నుండి ఈ టెండరు ప్రకటనతోపాటు "టెండర్" సెక్షన్ క్రింద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఎటువంటి కారణం చూపకుండానే ఏదేని ఆఫర్లను రద్దుచేయు/ తిరస్కరించు హక్కు బ్యాంకునకు కలదు. ఎటువంటి బ్రోకరేజి చెల్లించబడదు. అసంపూర్తి మరియు ఆలస్యమైన ప్రతిపాదనలు పరిశీలించబడవు. తదుపరి వివరాల కొరకు pln_hyd@mahabank.co.in, gad_hyd@mahabank.co.in, ఫోన్ నం. 040-24757005 వద్ద సంప్రదించండి.

తేదీ: 02.07.2024, ప్రదేశం: హైదరాబాద్ — జోనల్ మేనేజర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మూల్ మీద వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ఉమ్మడి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలందించాలి

● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

ఐసీడీఎస్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట, జూలై 2 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, చిన్నారులకు మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మహిళా శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మహిళా శిశు సంక్షేమ, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ జిల్లా అధికారులు, సీడీపీఓలు, సఖీ సెంటర్ సిబ్బంది, ఐసీడీఎస్, బీఆర్‌బీ కోఆర్డినేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని మహిళలకు సఖీ సెంటర్, మహిళా సాధికారిత కేంద్రం, బాలరక్ష, దివ్యాంగుల, వయోవృద్ధుల విభాగం నుంచి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సాధికారత, సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వి.వెంకటరమణ, సీడీపీఓలు పారిజాత, కిరణ్మయి, శ్రీవాణి, రూప, హేమాదేవి, శ్రీజ, డీసీపీఓ రవి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వినోద్‌కుమార్, సఖీ అడ్మిన్ హేమలత, సంకల్ప్ జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, అధికారులు పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ ప్రత్యేక సమావేశం

మఠంపల్లి, జూలై 2 : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బాబూ నాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా రైతు భరోసా పథకం అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశానికి సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

పంచాయతీరాజ్ డీఈగా బాబూరావు బాధ్యతలు


డీఈ బాబూరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

నాగారం, జూలై 2 : పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఎల్.బాబూరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు నాగారం సబ్ డివిజన్‌కు డిప్యూటేషన్‌పై వచ్చిన గుర్రం కొండయ్య నారాయణఖేడ్‌కు వెళ్లగా ఆయన స్థానంలో ఆత్మకూర్.ఎస్ పీఆర్ ఏఈగా పని చేసిన బాబూరావును ఉద్యోగోన్నతిపై బదిలీ చేశారు. బాబూరావును సబ్ డివిజన్‌కు చెందిన ఏఈలు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అర్వపల్లి, తిరుమలగిరి ఏఈలు రవికుమార్, అశోక్‌కుమార్, సీనియర్‌అసిస్టెంట్ శ్రీనివాస్, రవీందర్, నాగార్జున పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ నయీమ్

అధికారి నుంచి నియామక పత్రం అందుకుంటున్న నయీమ్

బొడ్రాయిబజార్, జూలై 2 : దివ్యాంగుల హక్కుల చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ షేక్ నయీమ్‌ను నియమించారు. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కమిటీలను ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, కమిటీ సభ్యుడిగా షేక్ నయీమ్‌ను నియమించారు. ఈ సందర్భంగా నయీమ్‌ను పలువురు అభినందించారు.

పనికి తగిన వేతనం అందించాలి : సీఐటీయూ

గరిడేపల్లి, జూలై 2 : ఆశా కార్యకర్తలకు పనికి తగిన వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తలతో పనులు చేయించుకుంటూ వేతనాలు మాత్రం అరకొరగా చెల్లిస్తున్నదన్నారు. నిత్యావసాల ధరలు పెరిగి ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమావేశంలో ఆశా కార్యకర్తలు ఉమ, భవాని, సుజాత, బస్వమ్మ పాల్గొన్నారు.

పత్తి, మిర్చి పంటకూ బోనస్ ప్రకటించాలి

● అభిప్రాయ సేకరణలో రైతుల డిమాండ్

సమావేశంలో రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న ఏఓ

చింతలపాలెం, జూలై 2 : పదేకరాల వరకు రైతుభరోసా పథకాన్ని వర్తింపజేయాలని, వరితో పాటు పత్తి, మిర్చి పంటలకూ బోనస్ ప్రకటించాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ కోసం మంగళవారం మండలంలోని దొండపాడు గ్రామ పీఏసీఎస్‌లో చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతులు అత్యధికంగా మిర్చి, పత్తి పండిస్తున్నారని, వాటికి కూడా మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించాలని కోరారు. రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సమావేశంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొండారెడ్డి, డైరెక్టర్లు నారాయణమ్మ, కొండారెడ్డి, మల్లయ్య, కృష్ణమ్మ, హట్య, ఏఈఓ రియాజ్, కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

ప్రకృతి వనాల్లోని మొక్కలను సంరక్షించాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ

పట్టణ ప్రకృతి వనంలో మొక్కలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయ

తిరుమలగిరి, జూలై 2 : మున్సిపాలిటీలోని పట్టణ ప్రకృతి వనంలో మొక్కలు ఎండి పోకుండా ప్రతి రోజూ నీరందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె ప్రకృతి వనాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలిచ్చారు. అనంతరం 8వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వార్డులో సీసీరోడ్డుతో పాటు మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలని, మంచినీటి పైపులైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డిని ఆదేశించారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

నేడు టీయూఎఫ్ఐడీసీ పనులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

నేరేడుచర్ల, జూలై 2 : స్థానిక మున్సిపాలిటీలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టే పనులపై బుధవారం రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రూ.1.30 కోట్లతో శిశుమందిర్ సమీపంలోని ఆర్-3 కాల్వపై సీసీరోడ్డు, కల్వర్టు, శాంతినగర్ నుంచి కమలా నగర్ వరకు రూ.2 కోట్లతో సీసీరోడ్డు నిర్మాణం, రూ.1.30 కోట్లతో కోదాడ ప్రధాన రహదారి నుంచి హిందూ వైకుంఠధామం వరకు సీసీరోడ్డు, రూ.40 లక్షలతో టౌన్‌హాల్ అభివృద్ధి పనులు, రూ.1.39 కోట్లతో మిర్యాలగూడ రోడ్డు నుంచి జాన్‌పహాడ్ రోడ్డు బైపాస్ వరకు సీసీరోడ్డు, రూ.2.79 కోట్లతో జాన్‌పహాడ్ రోడ్డు నుంచి హుజూర్‌నగర్ ప్రధాన రహదారి వరకు సీసీరోడ్డు, రూ.30లక్షలతో గ్రంథాలయ భవన నిర్మాణం, రూ.52లక్షలతో పీహెచ్‌సీ వరకు సీసీరోడ్డు, రూ.33లక్షలతో సమీకృత మార్కెట్ ప్రహరీ, రూ. 38 లక్షలతో మిర్యాలగూడ రోడ్డు నుంచి ఎన్టీఆర్ కాలనీ వరకు సీసీరోడ్డు, రూ. 2.84లక్షలతో ఆర్-3 కాల్వ నుంచి శిశు మందిర్ రహదారిలో ఆరు కల్వర్టుల నిర్మాణం, రూ. 80లక్షలతో పాత నేరేడుచర్ల డంపింగ్ యార్డ్ అభివృద్ధి పనులు, రూ. 65 లక్షలతో బట్వానికుంట డంపింగ్ యార్డు అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన

అనంతగిరి : మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం, తాసీల్దార్ కార్యాలయం భవనాల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

ప్రజావాణిని ప్రచార ఆర్భాటంగా మార్చొద్దు

- బీజేపీ మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

నేరేడుచర్ల, జూలై 2 : ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఉద్దేశించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రచార ఆర్భాటంగా మార్చవద్దని బీజేపీ మండలాధ్యక్షుడు పార్తనబోయిన విజయ్‌కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా కొత్త కార్యక్రమాలకు శీరకారం చుట్టి తర్వాత వాటిని పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ప్రజావాణి కూడా అలాకాకుండా.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి నిర్దిష్ట సమయంలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు పల్లెపంగ వీరబాబు, చిలకరాజు కరుణాకర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చింతలచెర్వు సతీశ్, దళిత మోర్చా అధ్యక్షుడు ఉప్పెళ్లి ప్రవీణ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య వర్ధంతిని విజయవంతం చేయాలి

● ఇప్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేటలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 2 : సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 4న దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఇప్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చండ్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు దేశంలో బలమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం, అవశ్యకత ఉందన్నారు. అందుకు సీపీఐఎంఎల్, న్యూడెమోక్రసీ పార్టీలు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఏకం కానున్నాయని తెలిపారు. సమావేశంలో ఇప్టూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు సింహాద్రి, నాయకులు పాల్గొన్నారు.


ఎంపీపీపద్మాసైదేశ్వర్‌రావును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

● ఎంపీపీ కొట్టె పద్మ

మేళ్లచెర్వు, జూలై 2 : ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం ఎంపీడీఓగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఇసాక్‌హుస్సేన్‌తో పాటు ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ గాయం గోపీరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, ఎస్ఐ పరమేశ్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

● తాసీల్దార్ సుధ

వెలిశాల గ్రామంలో మొక్క నాటుతున్న తాసీల్దార్ సుధ

తిరుమలగిరి, జూలై 2 :పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తాసీల్దార్ సుధ పిలుపునిచ్చారు. మండలంలోని వెలిశాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. వన మహోత్సవంలో అందరూ పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లాజర్, ఎంపీఓ మారయ్య, ఏపీఓ లక్ష్మి, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయడమే లక్ష్యం : జడ్పీటీసీ


జడ్పీటీసీ సైదిరెడ్డి సన్మానిస్తున్న మాజీ సర్పంచులు

హుజూర్‌నగర్, జూలై 2 : పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మంగళవారం తన పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు జడ్పీటీసీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అన్నెం శిరిషాకొండారెడ్డి, గుజ్జుల సుజాతా అంజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు

నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి :ఎస్ఐ

అవగహన కల్పిస్తున్న ఎస్ఐ సైదులు

నూతనకల్, జూలై 2 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు ఇండియన్ పీనల్‌కోడ్ చట్టాలపై పోలీస్ సిబ్బంది అవగహన కలిగి ఉండాలని ఎస్ఐ సైదులు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన అవహన కార్యక్రమంలో మాట్లాడారు. చట్టాల్లో పొందు పర్చిన ప్రధాన అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

బీఆర్ఎస్ బాలెంల గ్రామ శాఖ అధ్యక్షుడిగా తిరుమల్

సూర్యాపేట రూరల్, జూలై 2 : మండలంలోని బాలెంల గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా మామిడి తిరుమల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్న నాయకులు, కార్యకర్తలకు, తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తిరుమల్‌ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జీడి భిక్షం, పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చౌగోని సంతోశ్‌గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం

అర్వపల్లి, జూన్ 2 : మండలంలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలకు బద